**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

**RAJADHANI VARTALU**


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 145, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం (Fri), 10-11-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# ప్రతీ పేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ వైయస్ జగన్ సీఎం కావాలి

- అనకాపల్లి సామాజిక సాధికార యాత్రలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- రాష్ట్రంలో రూ. 4 లక్షల 5వేల కోట్లతో 12 కోట్ల 66 లక్షలమందికి సంక్షేమ లబ్ధి
- ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర
- రెండోసారి జగన్ ను సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది - మంత్రి అమర్ నాథ్
- వైయస్ఆర్‌సీపీకి మహిళల ఆదరణ వెనుక జగన్ ఆలోచన విధానం ఉంది - మంత్రి ధర్మాన

**అనకాపల్లి:** ప్రతీ పేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో మారేడుపూడి నుంచి సామాజిక సాధకార బస్సుయాత్రకు బ్రహ్మరథం పట్టారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైటయస్ఆర్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయయాత్రగా కొనసాగుతోంది. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గం మారేడుపూడి వద్ద ప్రజలు మంగళ హారతులు, హర్షధ్వానాల మధ్య బస్సుయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్సుయాత్ర ద్వారా చేరుకున్న నేతలు పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం భారీ ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రులు బూడి ముత్యాల నాయుడు, పీడిక రాజన్నదొర, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, వైయస్సార్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. నియోజకవర్గం నలు మూలలు నుంచి భారీగా తరలివచ్చిన జనంతో ఎన్టీఆర్ స్టేడియం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నేతలంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు ఏమన్నారంటే...

**ప్రతీ పేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ వైయస్ జగన్ సీఎం కావాలి - డిప్యూటీ సీఎం బూడి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి అణగారిన వర్గాలకు జగన్ అధికారం కల్పించారని, దేశంలో ఎక్కడా లేని విధంగా సాధికారతకు ప్రాధ్యాన్యతను ఇచ్చారని గుర్తు చేసారు. అధికారంలో ఉన్నపుడు చంద్రబాబు దోపిడీలు చేసి ప్రజలను మోసం చేసాడని, అందుకే చివరకు జైల్లో చిప్పకూడు తిన్నాడని విమర్శించారు. టీడీపీ వాళ్లు రెండు వేళ్లు చూపిస్తుంటారని, వచ్చే జనవరి నుంచి జగన్ పెన్షన్ రూ. 3 వేలు ఇవ్వనున్న నేపథ్యంలో ఇకపై తెలుగుదేశం నేతలకు మూడు వేళ్లు చూపించాలని పిలుపునిచ్చారు. మహిళలకు డ్వాక్రా రుణాల విషయంలో చంద్రబాబు మోసం చేసారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మాఫీ చేయగా, త్వరలోనే మరో విడత మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. నాడు- నేడు ద్వారా విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంగ్లీషు మీడియంలో కూడా పాఠాలు చెప్పిస్తూ, తల్లితండ్రులకు భారం కాకూడదని అమ్మఒడి పథకం ద్వారా నిధులు కూడా వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పేద వాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో రూ. 4 లక్షల 5వేల కోట్లలతో 12 కోట్ల 66 లక్షలమందికి (ఒకే వ్యక్తికి పలు పథకాల ద్వారా లెక్కించగా) సంక్షేమ లబ్ధి - ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ, నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ పాలనలో, సంక్షేమంలో సమూలమార్పులు తీసుకురాగా, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏమి చేసాడో ప్రజలు ఆలోచన చేసి గుర్తించాలన్నారు. రాష్ట్రంలో రూ. 4 లక్షల 5వేల కోట్లరూపాయలను 12 కోట్ల 66 లక్షల మంది బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వెల్లడించారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తూ సంక్షేమ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. గిరిజనుల కోసం సీఎం జగన్ రూ. 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసారన్నారు. అణగారిన వర్గాలకు ఎల్లవేళలా మంచి జరగాలంటే మళ్లీ మళ్లీ జగన్ సీఎం కావాలని రాజన్నదొర పిలుపునిచ్చారు. అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తూ సామాజిక సంక్షేమం సాగిస్తున్నారని వివరించారు.

**రెండోసారి వైయస్ జగన్ ను సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది - మంత్రి అమర్ నాథ్**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ, రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో హామీలన్నింటినీ అమలు చేసి, అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి జగన్ కృషి చేసారన్నారు. రూ. 830 కోట్లు అనకాపల్లి ప్రజల సంక్షేమానికి జగన్ ఖర్చు చేసారన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను తన పాలన ద్వారా సాకారం చేసిన ఘనత సీఎం జగన్ ది మాత్రమేనని గుడివాడ అమర్ నాథ్ గుర్తు చేసారు.

వైయస్ఆర్‌సీపీకి మహిళల ఆదరణ వెనుక జగన్ ఆలోచన విధానం ఉంది - మంత్రి ధర్మాన

రాష్ట్రరెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, నాలుగున్నరేళ్ల వైయస్సార్ సీపీ ప్రభుత్వ పాలనను మహిళలు అపురూపంగా ఆదరించడం వెనుక జగన్ ఆలోచనా విధానం ఉందని వివరించారు. దేశంలో సీనియర్ పొలిటిషియన్ గా చెప్పుకునే చంద్రబాబు చాలా ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేసి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతూ వంచనకు గురి చేస్తున్న అంశాన్ని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 32 లక్షల మందికి 12,800 కోట్లరూపాయలతో భూమి కొనుగోలు చేసి సొంతింటి కలను వైయస్ జగన్ నెరవేరుస్తున్నారని, గతంలో పాలకులు ఎవరైనా సరే ప్రజలకు సొంత గూడు కల్పించాలన్న ఆలోచన చేసారా అని ధర్మాన ప్రశ్నించారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తేనే విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, పేదలకు సొంతిల్లు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టగా, మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు హయాంలో ఈ పనులు ఎప్పుడైనా చేసారా అన్న ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో భోగాపురం ఎయిర్ పోర్టు, పోర్టులు, విద్యుత్ ప్రజెక్టులతో పాటు అనేక పరిశ్రమలు నెలకొల్పుతుండటం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. వైయస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే అత్యుత్తమమైనవని వివరించారు. అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన జగన్ గెలిపిస్తారా.. ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న వాటినే మళ్లీ ఓసారి అధికారంలోకి వస్తే చేస్తానని చెబుతున్న చంద్రబాబును నమ్ముతారా అని ధర్మాన ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలకు మొట్టమొదటిసారిగా అధికారం ఇచ్చి జగన్ సామాజిక మార్పునకు శ్రీకారం చుట్టారన్నారు.

అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ప్రతీ పౌరునికి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న దేశంలోని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని గుర్తు చేసారు. కరోనా వంటి విపత్కర సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు విలవిలలాడగా, సీటఎం జగన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు జగన్ ఆరోగ్యసేవలు, సంక్షేమం అందించారన్నారు. ఈరోజు ప్రజలంతా క్షేమంగా ఉన్నారంటే ఆరోజు జగన్ ప్రజల పట్ల చూపిన సంరక్షణ, సంక్షేమమే కారణమని వివరించారు. సామాజిక సాధికారత అంటే ఏంటో తన పాలనలో చేతల్లో చూపిన సీఎం వైయస్ జగన్ అని సత్యవతి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో వై ఏపీ నీడ్స్ జగన్, వై నాట్ 175 అన్న ముఖ్యమంత్రి లక్ష్యాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

# ఇసుక ఆపరేషన్స్ పై ఈనాడు తప్పుడు రాతలు



- ఇసుక ఆపరేషన్స్ పై ఈనాడు తప్పుడు రాతలు
- పాత కాంట్రాక్టర్ ఆధ్వర్యంలోనే ఇసుక తవ్వకాలు
- కొత్త ఏజెన్సీ ఖరారు కోసం టెండర్లు నిర్వహిస్తున్నాం
- త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుంది
- అప్పటి వరకు పాత ఏజెన్సీ ద్వారానే ఇసుక ఆపరేషన్స్
- దీనికి సిఎంఓకి సంబంధం ఏమిటీ?
- అనుమతి ఉన్న రీచ్ ల్లోనే ఇసుక తవ్వకాలు
- రాజకీయంగా బురదచల్లేందుకే ఈనాడు నిరాధారమైన రాతలు
- విజి వెంకటరెడ్డి, గనులశాఖ సంచాలకులు

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్ పై ఈనాడు దినపత్రిక ఇసుకకు టెండరు పెట్టింది సిఎంఓనా? అనే శీర్షికన ప్రచురించిన కథనం పూర్తి అవాస్తవాలతో రాసినదని రాష్ట్ర గనులశాఖ సంచాలకులు శ్రీ విజి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. అనుమతులు లేకుండానే పలు జిల్లాల్లో అక్రమ దందా అంటూ అర్థం లేని రాతలు రాయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఇసుక పై ఒక పారదర్శక విధానంను రూపొందించి అమలు చేస్తోందని, దానిపై అపోహలు కలిగించేలా ఇసుక తవ్వకాలు చేసే వారు సీఎంఓ పేరు చెబుతున్నారంటూ పొంతనలేని అంశాలతో అసత్య కథనాన్ని ఈనాడు పత్రిక వండివార్చిందని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్యాకేజీల్లో ఇసుకకు గతంలో టెండర్లు నిర్వహించాం. ఈ టెండర్లలో జెపీ సంస్థ సక్సెస్ ఫుల్ బిడ్డర్‌గా ఎంపికయ్యింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక ఆపరేషన్స్ జరిగాయి. తిరిగి టెండర్లు నిర్వహించే వరకు ఇదే సంస్థ రాష్ట్రంలో ఇసుక ఆపరేషన్స్ చేస్తోంది. మరోవైపు కేంద్రప్రభుత్వరంగ సంస్థ MSTC ద్వారా ఇసుక ఆపరేషన్స్ కోసం మరోసారి టెండర్ల ప్రక్రియను నిర్వహిస్తున్నాం. ఇంకా ఈ ప్రక్రియ పూర్తికాలేదు. అప్పటి వరకు పాత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ ద్వారానే ఇసుక ఆపరేషన్స్ జరుగుతాయి. గతంలోనూ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పాం.

వర్షాకాలంలో ఇసుక ఆపరేషన్స్ నిలిచిపోయాయి. ఎండాకాలంలో జెపి సంస్థ ద్వారా తవ్వి, స్టాక్ యార్డ్ లలో నిల్వ చేసిన ఇసుక విక్రయాలు కొనసాగుతున్నాయి. అలాగే తిరిగి ఇసుక తవ్వకాలు చేసేందుకు వీలుగా అనుమతి ఉన్న రీచ్ ల్లో పాత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ ఇసుక తవ్వకాలకు సిద్దమవుతోంది. దీనిని వక్రీకరిస్తూ బయటి వ్యక్తులు ఎవరో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, సీఎంఓ నుంచి మాకు అనుమతి ఉందని వారు చెబుతున్నారంటూ ఈనాడు దినపత్రిక వక్రీకరణ కథనాన్ని ప్రచురించడం ఎంత వరకు సమంజసం?

ఇసుక ఆపరేషన్స్ కు గనులశాఖ నుంచి అనుమతులు మంజూరవుతాయి. మైనింగ్ రంగంలో ఉన్నప్రతి ఒక్కరికీ ఇది తెలుసు. అటువంటిది సీఎంఓ అనుమతితో ఇసుక తవ్వుతున్నామని ఎవరైనా ఎలా చెబుతారు? ఒక ఈనాడు దినపత్రికకు మాత్రమే ఇలా చెబుతున్నారా? ఒక అంశంపై వార్తాకథనం ప్రచురించే సందర్భంలో కనీస పరిజ్ఞానం కూడా లేకుండా ఇటువంటి అసత్య కథనాలను ఎలా ప్రచురిస్తారు?

గతంలో ఉచిత ఇసుక విధానం పేరుతో పెద్ద ఎత్తున ఇసుక మాఫియా జేబులు నింపుకుంది. ఆరోజు ఈనాడు దినపత్రికకు ఈ అక్రమాలు కనిపించలేదా? సీఎం వైయస్ జగన్ గారు అత్యంత పారదర్శకంగా ఇసుక విధానంను తీసుకువచ్చారు. ప్రజలకు అందుబాటు ధరలో, వర్షాకాలంలోనూ ఇసుక కొరత లేకుండా ఇసుకను అందిస్తున్నారు. ఎటువంటి విమర్శలకు అవకాశం లేకుండా కేంద్రప్రభుత్వ రంగ సంస్థ, మినిరత్న గా గుర్తింపు పొందిన MSTC ద్వారా ఇసుక టెండర్లు నిర్వహిస్తున్నాం. ఆసక్తి ఉన్న ఎవరైనా సరే ఈ టెండర్లలో పాల్గొనేందుకు అవకాశం ఉంది. వాస్తవాలు ఇలా ఉంటే.... జిల్లాల్లో అక్రమ ఇసుక దందా జరుగుతోందని, పులివెందుల నేత సోదరుల ఆధ్వర్యంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి... జిల్లాకో ఇన్ చార్జిని నియమించారంటూ ఈనాడు పత్రిక తన ఊహలన్నింటినీ పోగు చేసి అవాస్తవాలతో కూడిన కథనాన్ని ప్రచురించింది.

ఇకనైనా ఇటువంటి తప్పుడు కథనాలను ప్రచురించడం మానుకోకపోతే ఈనాడు దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.




rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

## అభివృద్ధి !

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతీ% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది.

కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది.

కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది. మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పోతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..

## ఖాళీస్థానాలకు ఎన్నికలు...

**రాజధాని వార్తలు, అమరావతి:**

ఏపీలో ఖాళీ స్థానాలకు ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్లు విడుదల చేసింది. విశాఖ జడ్పీ వైస్ ఛైర్మన్, 8 మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మరో 8 వైస్ ఎంపీపీ, మూడు కో-ఆప్షన్ సభ్యుల ఖాళీ స్థానాలకు ఈ నెల 16న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ నెల 11లోగా జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు సమాచారం అందించి 16న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్ని కలెక్టర్లను ఆదేశించారు. ప్రత్యక్ష పద్ధతిలో చేతులెత్తే విధానంలో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, ఏలూరు జిల్లా ముసునూరు, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, గుంటూరు జిల్లా తెనాలి, గుంటూరు గ్రామీణం, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు, సత్యసాయి జిల్లా రామగిరి, అనంతపురం జిల్లా ఉరవకొండలో ఎంపీపీ స్థానాలకు ఎన్నిక జరగనుంది.

వైస్ ఎంపీపీ స్థానాలైన.. గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా రెంటచింతల, కారెంపూడి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, అనంతపురం జిల్లా కుందుర్పి, పెదపప్పూరు, వైయస్ఆర్ జిల్లా లింగాల, చిత్తూరు జిల్లా పెనుమూరు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో కంబదూరు, డి.హీరేహాళ్, రేణిగుంట మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుల స్థానాలకు కూడా 16న ఎన్నికలు జరగనున్నాయి.

post your news at
rajadhaivartalu.com

# Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 9

Farm mechanization plays an important role in present situation of acute manpower shortage in farm sector. In Kollipara mandal there is huge demand for Taiwan sprayers, tarpaulins, oil engines on individual basis. The demand is accumulating as they have not supplied on a subsidy basis in the last three years. Farmers I met at RBKs raised these as their immediate concern other on inadequate marketing facilities.

During last week, the state Government conducted a huge distribution mela and distributed farm



implements such as tractors, rotovators, seed drills, sprayers etc. As a policy, these are given to groups of a minimum of 4 members and not on an individual basis. For making groups accountable, bank loan component is made mandatory, and subsidy is released directly to beneficiary.

Kollipara mandal got 15 tractors, 8 rotovators, 2 seed drills and 30 sprayers. As informed by local farmers, these are grossly inadequate and will not serve any purpose.

RBKs have a herculin task ahead for them. Ensuring the reasonable fixation of rates for services, providing services on a first come first serve basis, maintaining social equations etc., is certainly not an easy task. RBK staff needs to be trained on these management skills, put them into effective practice before aiming for an award.

-BGR

## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

**రాజధాని వార్తలు, అమరావతి:** ఈశాన్య రుతుపవనాల కారణంగా రానున్న మూడు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం అధికారులు వెల్లడించారు. నల్గొండ, సూర్యాపేట, నారాయణపేట, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, వరంగల్, ములుగు, కొత్తగూడెం, మేడ్చల్-



మల్కాజిగిరిలో చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని.. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని మూసాపేట సర్కిల్ బాలానగర్‌లో 2 సెంమీటర్ల వర్షపాతం రికార్డు అయింది. మోహదీపట్నం, జూబ్లీచెక్ పోస్ట్, యూసుఫ్‌గూడ, అమీర్ పేట్, పంజాగుట్ట, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అబిడ్స్, కోఠి, దోమలగూడ, హిమాయత్ నగర్, అశోక్ నగర్, ఎల్బీనగర్, మియాపూర్, సింద్రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడతోపాటు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో రోడ్లపైకి వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

ఏపీలో ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్ష ద్వీప్ ప్రాంతాల నుంచి పశ్చిమ బంగాళాఖాతం మధ్య అల్పపీడనం ద్రోణి కొనసాగుతోంది. ఈ ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. మూడు రోజులుగా రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు.. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశం ఉంది.

అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు పడతాయంటున్నారు. వానలతో వాతావరణం చల్లగా మారింది. రైతులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. ఇన్ని రోజులు వర్షాలు లేక పంట ఎండిపోతుందనే భయం ఉండేదన్నారు. ఈ వానలతో పరిస్థితి కొంత మారిపోయిందంటున్నారు. అంతేకాదు మొన్నటి వరకు ఎండలతో అల్లాడిపోయిన జనాలకు ఈ వర్షాలు కొంత ఉపశమనం ఇస్తున్నాయి.

## బెంగళూరులో ?

భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడే ఉద్దేశంతో రోహింగ్యా ముస్లింలు బెంగళూరులో తలదాచుకుంటున్నారనే అనుమానంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బెంగళూరులో 10 ప్రాంతాల్లో దాడులు చేసింది. బంగ్లాదేశ్ కు చెందిన కొందరు రోహింగ్యాలు బెంగళూరులో ఉంటూ హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. నిందితుల్లో కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) పోలీసు అధికారులు కూడా ఎన్ఐఏ అధికారుల ఆపరేషన్ కు సహకరించారు. రోహింగ్యా ముస్లింల జాడ కోసం ఎన్ఐఏ అధికారులు సీసీబీ పోలీసు అధికారుల సహకారం తీసుకుంటున్నారు.

## ఆచితూచి అడుగులు



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు. వారాహితో ప్రజల్లోకి వెళ్లి సాధక బాధకాలు తెలుసుకుంటున్న జనసేనాని అసెంబ్లీలోకి అడుగు పెట్టడానికి పకడ్బంధీ ప్రణాళికతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం పొత్తులు కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. అటు పార్టీ పోటీ చేసే స్థానాలపైన సర్వే నివేదికలతో సిద్ధమవుతున్నాడు.

గత ఎన్నికలలో రెండు స్థానాలలో ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ఈసారి ఒక చోటనై సరే గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలని పట్టుదలతో ఉన్నాడు. టిడిపితో పొత్తు ఏర్పరచుకున్న పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న ఉద్దేశంతో 25 స్థానాలను కేటాయించాడు. టిడిపి బిజెపితో కలిసి ఎన్నికలకు వెళ్లాలి అన్నదే పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం. దీనికోసం బిజెపి వద్ద స్వయంగా పవన్ తమ ప్రతిపాదన కూడా రూపొందించాడు.

హైదరాబాద్ లో బీజేపీ నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభ ద్వారా పవన్ బిజెపి దగ్గరైన విషయం తెలిసిందే. పొత్తుపై సరైన స్పష్టత రావడంతో తను పోటీ చేసే స్థానాలపైన ఫోకస్ పెట్టాడు అంతేకాదు సర్వే సంస్థలను కూడా రంగంలోకి దించాడు. పార్టీకి ఎక్కడ బలం ఉంటుందో అక్కడ నుంచి మాత్రమే జనసేన పోటీ చేయటానికి పవన్ కళ్యాణ్ నివేదికలు సిద్ధం చేస్తున్నాడు.

RAJADHANIVARTALU.COM
9440662699

Need content writers for news website
rajadhanivartalu.com
call us at

9440662699




## షాకు తప్పిన పెను ప్రమాదం

**రాజధాని వార్తలు:** కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు తప్పిన పెను ప్రమాదం తప్పింది. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో నగౌర్ జిల్లా ఆయన ప్రయాణిస్తున్న వాహనం విద్యుత్ తీగలకు తగిలింది. బిడియాడ్ గ్రామం నుంచి పర్బత్ సర్ గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

రెండు వైపులా షాపులు, ఇళ్లు ఉన్న ఇరుకైన వీధుల గుండా వెళ్తుండగా ఆయన ప్రచార రథం కరెంట్ తీగలను తాకింది. అలా తాకిన వెంటనే మంటలు చెలరేగాయి. ఆపై విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. వెంటనే అలర్ట్ అయిన అమిత్ షా వ్యక్తిగత సిబ్బంది వెనకాల వస్తున్న వాహనాలను ఆపివేశారు. అనంతరం అమిత్ షా మరో వాహనంలో వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలు అంటే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసింది. ఇప్పటికే



మిజోరాం ఎన్నికల ప్రక్రియ పూర్తైయింది. మరోవైపు ఛత్తీస్‌ఘడ్‌లో మొదటి విడత ఎన్నికల ప్రచారం జరగనుంది. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. ఒకే విడతలో తెలంగాణ ఎన్నికలు జరగనున్నాయి. గజెట్ నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలైంది. నామినేషన్స్ స్వీకరణ నవంబర్ 10న జరగనుండగా, పరిశీలన నవంబర్ 13న జరగనుంది. అలాగే నామినేషన్ల ఉపసంహరణ నవంబర్ 15న జరగనుంది.

### ఉగ్రవాద మాక్ డ్రిల్...
### మచిలీపట్నం భారత్ ఎలక్ట్రానిక్స్ పై టెర్రరిస్ట్ దాడి
### ఆపరేషన్ చేస్తున్న ఆక్టోపస్ సిబ్బంది!!!
### బందరు లో టెన్షన్ టెన్షన్...
### బెల్ కంపెనీని చుట్టుముట్టిన ఆక్టోపస్ కమాండోలు

## మాక్ డ్రిల్...

మచిలీపట్నం మంగళవారం నలుగురు తీవ్రవాదులు బెల్ కంపెనీ దాడి చేయగా స్థానిక పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ అత్యున్నతమైన యుద్ధ నైపుణ్యం కలిగిన (యాంటీ టెర్రరిస్ట్) ఆక్టోపస్ కు సమాచారం అందించడం తో సంఘ విద్రోహ చర్యలను అణిచివేయగల సామర్థ్యం కలిగిన 54 మందితో రంగంలోకి దిగిన ఆక్టోపస్ సిబ్బంది బెల్ కంపెనీని చుట్టూ ముట్టారు. కమాండోలు, 1000 మీటర్లు దూరం లో ఉన్న టార్గెట్ ను స్లీన్ చేయగల స్నైపర్స్, ఆక్టోపస్ సిబ్బంది ఆపరేషన్ లో పాల్గొన్నారు అందరిలోనూ ఒకటే టెన్షన్.... ఎంతమంది టెర్రరిస్టులు బెల్ కంపెనీ అటాక్ చేశారు... టెర్రరిస్టులు దేనికోసం ఎటాక్ చేశారు. ఎంతో చాకచక్యంగా ఆక్టోపస్ సిబ్బంది టాక్ చేసిన టెర్రరిస్టులను ఆపరేషన్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ చూస్తూ ప్రజలు బయట గుంపులు గుంపులు గా గుమిగూడారు.

ఆక్టోపస్ సిబ్బంది ఆపరేషన్ చేసిన సమయంలో బాంబు స్క్వాడ్ , డాగ్ స్క్వాడ్, అంబులెన్స్ సర్వీస్, ఫైర్ సిబ్బందిని ఉపయోగించి ఆపరేషన్ నిర్వహించారు.

ఉగ్ర వాదులు దాడి ప్రజ ఉత్కంఠ గా తిలకిస్తున్న సమయంలో ఓ పోలీసు ఉన్నతాధికారి టెంక్షన్ టెంక్షన్ చూస్తున్న ప్రజల వద్దకు వచ్చి ఆక్టోపస్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారని తెలపడంతో బందరు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఆక్టోపస్ సిబ్బందిహాపులుచోట్ల ఆరు నెలలకు ఒకసారి( గతంలో గన్నవరం విమానాశ్రయం) మాక్ డ్రిల్ నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం అడినల్ డీజీ ఆర్ కె మీనా ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఆక్టోపస్ సిబ్బంది మచిలీపట్నం భారత్ ఎల్ట్రానిక్స్ లో నిర్వహించారు...ఈ ఉగ్రవాద మాక్ డ్రిల్‌హాలో పాల్గొన్న రెవెన్యూ ,మెడికల్, స్థానిక పోలీసులు, అగ్నిమాపక శాఖ, ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan